పూలే ఆశయ సాధనకు కృషి

కోల్‌సిటీ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పెద్దపల్లి, ఏప్రిల్11: సామాజిక అసమానతలు తొలగించడమే మహాత్మా జ్యోతిబా పూలే ఆశయమని, ఆయన సాధనకు అందరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ కోరా రు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని/మంథని రూరల్, ఏప్రిల్ 11: పూలే జయంతి వేడుకలను ఆయా పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. మంథనితో పాటు గుంజపడుగులో పూలే విగ్రహాలకు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్11: పెద్దబొంకూర్‌లో బీఆర్ఎస్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సుల్తానాబాద్, ఏప్రిల్ 11: సుల్తానాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పూలే విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలే విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ టీకే శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూలే విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మారం,ఏప్రిల్11: ధర్మారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో పూలే చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు లర్పించారు. నాయకులు దేవి జనార్దన్, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, ఏదుల్ల అంజయ్య, మద్దునాల మల్లేశం పాల్గొన్నారు.

ఓదెల, ఏప్రిల్ 11: కొలనూర్, కనగర్తితో పాటు ఆయా గ్రామాల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్పీటీసీ గంట రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు సాత్తూరి అనిల్, బైరి రవి గౌడ్, పాకాల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్11: మండల పరిషత్ కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఆడెపు రాజు, మాదాసి సతీశ్, పాల రాజేశం, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

జూలపల్లి, ఏప్రిల్ 11 : బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బాలరాజ్‌పల్లిలో ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు దండె వెంకటేశం పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, కోరెపు సంపత్, మానుమండ్ల సంపత్, ముమ్మాడి రవి, పాల్గొన్నారు.

కోల్‌సిటీ, ఏప్రిల్ 11: గోదావరిఖని రాజేశ్ థియేటర్ వద్ద పూలే విగ్రహానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ వేర్వేరుగా హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పూలే చిత్రపటానికి కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో నగర మేయర్ అనిల్‌కుమార్,డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సూపరింటెండెంట్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు, నాయకులు లింగస్వామి, ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్, బొంకూరి మధు, నాతరి రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, మైస రాజేశ్, మంతెన లింగయ్య, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తఫా, కొలిపాక సుజాత, కల్వల శిరీషతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంథని రూరల్: గుంజపడుగులో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 11 : పోతన కాలనీలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు ఆడుకపురం చంద్రమౌళి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.ఇక్కడ నాచగోని దశరథమ్ గౌడ్, హరీశ్, రమేశ్, సదానందం, శంకర్, భరత్, సురేష్, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, ఏప్రిల్ 11 : సెంటినరీకాలనీ అంగడి బజార్‌లో పూలే విగ్రహానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో రొడ్డ బాపన్న, మూల్మూరి శ్రీనివాస్, నూనె రాజేశం, తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దోంతుల సురేష్, చిట్టవేన రాజేశం, గుర్రాల పెద్దులు, మైదం వరప్రసాద్, కోప్పుల గణపతి, బండారి సదానందం, ఉడుత శంకర్, జనగామ రవికుమార్, పులిపాక బొంద్యాలు, రేనుకుంట్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిద్దాం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 11: గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, ప్రతినిధులు గోశిక ప్రకాశ్, పులిపాక ప్రవీణ్‌కుమార్, దుడపాక లింగస్వామి, ఇరుగురాల సంతోశ్, వరలక్ష్మీ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు నడిపెల్లి కిషన్‌రావు, సిరిగి సంజయ్‌కుమార్, గడమళ్ళ శ్రీనివాస్, ఎరుకల ప్రదీప్‌కుమార్, గుర్రాల రాజేందర్, సానం మురళికుమార్, ముచ్చకుర్తి కుమార్, ఆసంపల్లి రవీందర్, చెలికల శ్రీనివాస్, పెట్టం వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఓదెల : పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ గంట రాములు

సుల్తానాబాద్ : పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


పెద్దపల్లి : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

ఘనంగా రంజాన్ వేడుకలు

పెద్దపల్లి కమాన్ : నమాజ్ చేస్తున్న ముస్లింలు

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 11 : అత్యంత నిష్ఠ, కఠోర క్రమశిక్షణతో ఉపవాసాలు పూర్తి చేసిన ముస్లింలు ఈద్ – ఉల్ –ఫితర్ (రంజాన్) వేడుకలను తమ కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో గురువారం ఘనం గా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని చందపల్లి ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చందపల్లి ఈద్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకుని, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా, మసీదుల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెద్దపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కమాన్‌పూర్,ఏప్రిల్ 11: మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, ఖాలిఖ్, ముఖిద్, ఇంతియాజ్, ముస్తాక్, జబ్బర్‌ఖాన్, షౌకత్ ఖాన్, మాజీ కో–ఆప్షన్ రఫీ, మదిన్ ఖాన్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 11 : జూలపల్లి, పెద్దాపూర్, వడ్కాపూర్‌లో ముస్లింలు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థలు చేశారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బొడ్డుల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు దండె వెంకటేశం, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం శుభాకాంక్షలు చెప్పారు. ఇక్కడ నాయకులు గుడిపాటి సంపత్‌రెడ్డి, నన్నేసాహేబ్, లాల్‌మహ్మద్, ఫజులుల్లా, ఫక్కీర్ మహ్మద్, గౌస్ పాషా, మహ్మద్ అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

ఓదెల, ఏప్రిల్ 11: కొలనూర్, పొత్కపల్లి, ఓదెల, కనగర్తి, గుంపుల గ్రామాల్లోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జడ్పీటీసీ గంట రాములు పొత్కపల్లిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండల పరిషత్ కో–ఆప్సన్ సభ్యుడు ఎండీ సాహెద్ అలీ, ముస్లిం మత పెద్దలు డాక్టర్ తాజోద్దీన్, ఎక్బాల్, ఎండీ జబ్బర్‌ఖాన్, మహ్మద్ అమీన్ బేగ్, ఎండీ హుస్సేన్‌బేగ్, జలీల్, అబ్దుల్ నబీ, అష్జల్, అంకుషావలీ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం,ఏప్రిల్11: మండలంలోని ముస్లింలు గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సలాముద్దీన్,ఎండీ ర,మజీద్ కమిటి అధ్యక్షుడు ఎండి జహీర్,గౌరవాధ్యక్షుడు ఎండీ గౌస్,ప్రధాన కార్యదర్శి ఎండి మిస్బా,కోశాధికారి ఎండి యూనస్, నాయకులు అబ్ధుల్ ముజాహిద్,అబ్ధుల్ షఫి,ఎండి హఫీజ్,ఎండి బాబా,ఎండీ హుస్సేన్ పాల్గొన్నారు.

రాజగృహలో వేడుకలు

మంథని, ఏప్రిల్ 11: స్థానిక రాజగృహలో రంజాన్ పండుగ వేడుకలను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ముస్లీంలతో కలిసి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు ఆలాయి బలాయి ఇచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల ఆనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనమన్నారు. కఠిన ఉపవాస దీక్షతో క్రమ శిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ముస్లీంలు పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్ : ముస్లింలతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్11: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద కు ముస్లింలంతా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాదాసి సతీశ్, ఇంద్రకరణ్‌రెడ్డి , మునీర్, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 11: స్థానిక ఎన్టీ కాలనీలోని ఈద్గాలో మత పెద్ద ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సింగ్ రాజ్ ఠాకూర్ ముస్లింలను కలిసి పండుగ శుభకాంక్షలు తెలిపారు.

ముస్లింల అభ్యున్నతికి పాటుపడింది కేసీఆరే

కోల్‌సిటీ, ఏప్రిల్ 11: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో ముస్లింల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పలు ఈద్గాలను సందర్శించారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ అమలు చేసిన పథకాలను గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం..

రంజాన్ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మత సామరస్యం వెల్లి విరిసింది. ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని చదివి వినిపించారు. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. ఈద్గా చుట్టు పక్కల ప్రహరీ నిర్మాణం చేయిస్తానని, శుభకార్యాలకు వీలుగా షాదీఖానాల నిర్మాణం చేపడుతానని తెలిపారు. అలాగే గుసుల్‌ఖానా కూడా నిర్మాణం చేయించి ముస్లింలకు మరిన్ని ఉపయోగపడే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

ప్రాచీన కళలను కాపాడుకోవడం అందరి బాధ్యత

ముత్తారం, ఏప్రిల్ 11 : ప్రాచీన కళలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో చిరుతల రామాయణం ప్రదర్శిస్తుండగా బుధవారం రాత్రి సీతారాముల పట్టాభిషేకం ఘట్టం కార్యక్రమా న్ని జడ్పీ చైర్మన్ తిలకించారు. సోషల్ మీడియా విజృంభిస్తునన సమయంలోనూ గ్రామస్తులు చిరు తల రామాయణం ప్రదర్శించడం అభినందనియమన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపీటీసీ రాగమల్ల పోచమ్మ మధుకర్, అలువోజు రవీందర్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేశ్, పప్పు చంద్రమౌళి, నాయకులు శేరు స్వామి, ఎర్రవెల్లి పాపారావు, కళాకారులు దుబాసి శ్రీనివాస్, మద్దెల దివాకర్, పొన్నం కుమార్ కళాబృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని రూరల్, ఏప్రిల్ 11: ఖానాపూర్ గ్రామానికి చెందిన బిరుదు చుక్కమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోవడంతో పాటు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

ఉపాధి పనుల పరిశీలన

జూలపల్లి, ఏప్రిల్ 11 : బాలరాజ్‌పల్లి, కోనరావుపేటలో గురువారం ఉపాధి పనులను ఈజీఎస్ ఏపీడీ సత్యనారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, కూలీల వేతనాలు, సమస్యలు అడిగి తెల్సుకున్నారు. వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీవో సదానందం, టీఏ శ్రీకర్ ఉన్నారు.

ఓటు వినియోగంపై ప్రదర్శన

ఎలిగేడు, ఏప్రిల్ 11: మండలంలోని ముప్పిరితోట లో ఓటు హక్కు వినియోగంపై సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాకారులు తమ ఆటపాటల ద్వారా ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రదర్శన నిర్వహించారు. పరిసరాల శు భ్ర త, బేటీ బచావో–బేటీ పడావో అంశంపై కళా బృందం అవగాహన కల్పించింది. కళాకా రులు జనగామ రాజనర్సు, కోండ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్‌గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, ఈదునూరి పద్మ, జిన్నా రమ, కన్నూరి రేణుక పాల్గొన్నారు.

పెద్ద కాలువల్లో పూడికతీతకు శ్రీకారం

కోల్‌సిటీ, ఏప్రిల్ 11: వచ్చే వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించడానికి వీలుగా పెద్ద కాలువల్లో పూడికతీత పనులకు రామగుండం నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది. కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం మల్లికార్జున్ నగర్‌లో పెద్ద మురుగు నీటి కాలువలో నగర పాలక సంస్థ మినీ బ్యాక్ హో లోడర్ యంత్రంతో పూడిక తొలగింపు పనులను చేపట్టారు. తొలగించిన పూడికను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. వర్షాలు ప్రారంభమయ్యేలోగా నగరంలోని పెద్ద కాలువలన్నింటిలో పూడిక తొలగింపు పూర్తయ్యేలా ముందుకెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం వల్ల నీరు నిలిచి వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు. కాలువలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

వన్యప్రాణులను వేటాడితే శిక్ష తప్పదు

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 11 : అడవుల్లో స్వేచ్ఛగా జీవించే వన్యప్రాణులను వేటాడి సంహరిస్తే శిక్ష తప్పదని గోదావరిఖని టూటౌన్ సీఐ బీ. రవీందర్ హెచ్చరించారు. గురువారం 19వ డివిజన్ లోని న్యూమారేడుపాకలో అడవి దుప్పిని వేటాడి మాంసం విక్రయిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు ఖని టూటౌన్ సీఐ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఇందులో దప్పి మాంసాన్ని విక్రయిస్తున్న లోకిని మల్లేశ్, గంట మోహన్, బండారి సురేందర్‌లను ఆదుపులోకి తీసుకుని ఫారెస్టు అధికారులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వన్యప్రాణులను సంరక్షించుకోవాలే తప్ప వేటాడి హతమార్చవద్దని హెచ్చరించారు. వన్యప్రాణులను వేటాడి హతమారిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

రాజాపూర్ సమస్యలపై సీఎండీకి వినతి

సీఎండీని కలిసి విన్నవిస్తున్న రాజాపూర్ గ్రామస్తులు

రామగిరి, ఏప్రిల్ 11: సింగరేణి ఆర్జీ–3 ఓసీపీ–2 ప్రభావిత రాజాపూర్ గ్రామ సమస్యలపై సంస్థ సీఎండీ బలరాం నాయక్‌కు గ్రామ రైతులు విన్నవించారు. ఈ మేరకు గురువారం సీఎండీని కలిసారు. గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న ఓసీపీలో నిర్వహించే బ్లాస్టింగ్‌ల వల్ల దుమ్ము,ధూళి ఇళ్లలోకి చేరి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నదనివివరించారు. వాతావరణ కాలుష్యంతో గ్రామస్థులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని, బ్లాస్టింగ్‌ల తాకిడికి ఇళ్లు పగుళ్లు చూపుతున్నాయని వివరించారు. సింగరేణి సంస్థ మరోమారు 88.20 ఎరకాల భూసేకరణకై నోటిఫికేషన్ జారీ చేసిందని దీని వల్ల గ్రామ భవిష్యత్‌లో పెను ప్రమాదంకి లోను కానున్నదని, భూములతో పాటు గ్రామంలోని ఇళ్లను సైతం పూర్తిగా సేకరించి తమకు పునరావాసం కల్పించాలన్నారు. ఈ విషయమై జీఎం, ఎస్టేట్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొంరయ్య, పౌర సమాచార సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగం రాజయ్య, నాయకులు పుల్లెల కొంరయ్య, కలవేన శ్రీకాంత్, పుల్లెల సతీశ్, మాటేటి రవి, కాశెట్టి తిరుపతి, కొంరయ్య, చోటేమియా, రమేశ్, లింగయ్య, పర్వతాలు, రాజయ్య, లింగయ్య, రమేశ్ తదితరులున్నారు.

అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న ఆర్జీ-2 జీఎం

గోదావరిఖని, ఏప్రిల్ 11: సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని జీఎం చింతల శ్రీనివాస్ సూచించారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయం, కూరగాయల మార్కెట్ వద్ద జయంతి వేడుకల ఏర్పాట్లపై గురువారం ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. విగ్రహాని కి రంగులు, షామియానాలు, తాగునీరు, మైక్‌సెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజినీర్ రామ్మూర్తి, డీజీఎం జితేందర్, పీఎం కిరణ్‌బాబు, ఎస్ఈ ప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్ఓ వీరారెడ్డి, లైజన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పద్మ, ఓదెలు, ఈర్ల రాజేశ్, జనగామ నర్సయ్య, శ్రీనివాస్,చందు నాయక్, గడ్డం శేఖర్, రంగస్వామి, రాయలింగు, దుర్గం శంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

జయంతి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

రామగిరి, ఏప్రిల్ 11: అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై ఆర్జీ–3, ఏపీఏ జీఎం సుధాకర్ రావు సమీక్షించారు. జీఎం కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు, దళిత, గిరిజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడింలోని సీఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించేందుకు ఏర్పాట్లు తగిన విధంగా చేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇంజినీర్లు ఎలీషా, సీతారామం, ఎస్ఓటు జీఎం రఘుపతి, సత్యనారా యణ, పీఓ రాధాకృష్ణ, ఏజీఎం శ్రీనివాసులు,లైజన్ అధికారి శ్రావణ్ కుమార్, వినాయక్, చంద్రశేఖర్, పద్మరాజు, పీఎం రవీందర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి ఐలయ్య, సర్వే అధికారి జనార్దన్ రెడ్డి, డీవైపీఎంలు శ్రీహరి, సునీల్ ప్రసాద్, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు దూప్‌సింగ్, బత్తుల శంకర్, కిషన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

జీఎం సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 11 :అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై ఆర్జీ–2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జయంతి వేడుకల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. వేడుకల్లో ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములయ్యేలా నిర్వహించడంతోపాటు ఏలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎస్ఓటు జీఎం వెంకటేశ్వర్‌రావు, రక్షణాధికారి బచ్చరవీందర్, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, డీజీఎం(ఎ) ఎర్రన్న, సివిల్ డీజీఎ ధనుంజయ్, పీఎం అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలని ఆందోళన

రామగిరి ఏప్రిల్ 11 : ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం లద్నాపూర్ భూనిర్వాసితులు ఆర్జీ–3లోని ఓసీపీ –2 సైట్ ఆఫీస్ వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. తమకు ఆర్ అండ్ ఆర్ కల్పించే వరకు పనులు నిలిపి వేయాలన్నారు. లేదంటే పనులను అడ్డుకుంటామని వారు ప్రాజెక్ట్ అధికారులను హెచ్చరించారు. తమ ఇండ్లు, భూములు తీసుకున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు 283 మందికి రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తి స్థాయిలో ప్యాకేజీ వచ్చేదాకా పనులు జరగనివ్వమని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ కావాలనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాకుండా జాప్యం చేస్తుందన్నారు. నిర్వాసితుల ఆందోళన విషయం తెలుసుకున్న ప్రాజెక్ట్ అధికారి కే. రాజేందర్, ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య, సంఘటన స్థలం చేరుకొని పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నిర్వాసితులకు హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీఎన్నిక

ధర్మారం,ఏప్రిల్11: మండల కేంద్రంలో ఈ నెల 14న అంబేద్కర్ జయంతి నిర్వహించనుండగా ఉత్సవ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఏదుల్ల అంజయ్య చైర్మన్‌గా జనగామ తిరుపతి,వైస్ చైర్మన్లుగా బాలు నాయక్, సోగాల తిరుపతి, గంధం మహిపాల్, దేవి లావణ్య, జెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులుగా ఈదుల శ్రీనివాస్, మద్దునాల మల్లేశం, కోశాధికారి జిల్లెల సతీశ్, సహాయ కార్యదర్శులుగా వేల్పుల శంకర్, సోగాల వంశీ, ప్రచార కార్యదర్శిగా జవ్వాజి మధు, సభ్యులుగా గాజుల లక్ష్మణ్, వెన్నం రమేశ్ ,సొల్లు శ్యామ్, సోగాల సతీశ్, గాజుల స్వామి ఎన్నికైనట్లు సభ్యులు తెలిపారు.

పాతకక్షలతో దాడి

జ్యోతినగర్, ఏప్రిల్ 11: ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో గురువారం సాయంత్రం గోదావరిఖనికి హనుమాన్‌నగర్‌కు చెందిన గుల్ల రమేశ్‌పై గోదావరిఖనికి చెందిన హర్ష, సన్ని అనే ఇద్దరు వ్